# Pattu Jyothi

# పట్టుజ్యోతి

తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక






| | | |
|---|---|---|
| Vol. 18, Issue No. 10 | E-mail : pattujyothi67@yahoo.com | April 2016 |
| Postal Regn. No.H/SD/297/15-17 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa |


## అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం

ప్రియమైన కుల బంధువులందరికీ శ్రీ దుర్మిఖి నామ సంవత్సర శుభాకాంక్షలు. ఈ సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, ఆనందాలతో మరియు తమ వంతు సహాయ సహకారలను మన జాతి అభివృద్ధికి అందించగలరని ఆ భగంతున్ని ప్రార్థిస్తున్నాను.

అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం యొక్క వార్షిక సభ్య సమావేశంను జులై / ఆగస్టు 2016 లో జరుపుటకు గత కార్యవర్గ సమావేశంలో నిర్ణయించడమైనది. ఈ సమావేశం జరుపుటకు శ్రీకాకుళం, ధర్మవరం సంఘాలు తమ ఆసక్తిని తెలిపిరి మరియు వారి యొక్క సంఘ కార్యవర్గ సమావేశంలో చర్చించి నిర్ణయాన్ని తెలిపెదమని చెప్పిరి. ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేకపోవడం వలన, పట్టుశాలి సంక్షేమ సంఘం, హైదరాబాద్ శాఖ వారు ఈ సమావేశంను జరుపుటకు, గత నెల 13వ తేదిన జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించిరి. మరియు సమావేశం తేదిని ఖరారు చేయమని విజ్ఞప్తి చేసిరి. అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం యొక్క వార్షిక సమావేశంలో ఒక సావనీర్‌ను విడుదల చేయవలెనని కూడా సభ్యులు సూచించిరి. పై విషయంలన్నింటిని చర్చించి నిర్ణయం తీసుకొనుటకు గాను అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం యొక్క కార్యవర్గ సమావేశంను ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నాం. ఈ సమావేశం యొక్క తేది, ప్రదేశం మరియు చర్చించవలసిన అంశాలు అన్ని వివరాలతో ఒక నోటీసును కార్యవర్గ సభ్యులందరికీ పంపబడును మరియు ఎస్.ఎం.ఎస్ లు కూడా పంపబడును కావున మన సంఘాలన్నియు జులై / ఆగష్టులో జరుగు అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘ సర్వ సభ్య సమావేశం జయప్రదమగునట్లు తమ సహాయ సహకారలని అందించగలరని మనవి చేస్తునాను.

**– అల్లంశెట్టి కేశవరావు, ప్రధాన కార్యదర్శి**

## హైదరాబాద్ పట్టుశాలి సంక్షేమ సంఘం

తే: 13/03/2016 దీన శ్రీ అల్లంశెట్టి కేశవరావు (సీనియర్) గారి ఆధ్వర్యంలో హోటల్ పార్కులేన్ నందు కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షత మహించిన శాఖ సంఘ అధ్యక్షులు శ్రీ జల్లేపల్లి మురళీధర రావుగారు సంఘం యొక్క వివిద కార్యక్రమములను వివరిస్తూ నగరములోని నివసించుచున్న మన కుటుంబ సభ్యులందరి వివరములు సేకరించవలెనని సూచించిరి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కేశవరావు ఆర్థిక వనరులను గురించి వివరిస్తూ, అఖిల భారత పట్టుశాలి సంక్షేమ సంఘం యొక్క వార్షిక సమావేశంను హైదరాబాద్‌లో నిర్వహించుటకు సిద్దంగా ఉన్నామని వెల్లడించారు మరియు సమావేశంలో ఒక సోవనీర్‌ను విడుదల చేయవలెనని మనవి చేసిరి. ఈ సమావేశంలో పాల్గొన్న సర్వశ్రీ అల్లంశెట్టి కాశిబాబు, దుంపా మన్మథ రావు, మాదుగుల హరి, అల్లంశెట్టి మోహన రావు గారు తమ అభిప్రాయములను వెల్లడించిరి. శ్రీ మాదుగుల హరిగారి ముగింపు సందేశంతో సమావేశం జయప్రదంగా ముగిసింది.

**– ప్రధాన కార్యదర్శి**

## జీవితం చేజారనీకు

వ్యాపార జగత్తులో శిఖరాన్ని చేరాను నేను. విజయానికి ప్రతీకకగా నిలిచాను. పనితప్ప నాకు వేరే ఆనందం తెలీదు. సంపాదనకే అంకితమైపోయాను. ఇప్పుడు, ఈ మరణశయ్య మీద రోజులు లెక్కపెట్టుకుంటున్న నేను ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే, ఇన్నాళ్లు నేను గర్వపడిన పేరూ డబ్బూ ఎందుకూ కొరగానివని నాకు అనిపిస్తోంది. ఈ నిశిరాత్రిలో – నా ప్రాణాల్ని నిలిపేందుకు అమర్చిన యంత్రాలు చేసే శబ్దంలో నాకు మృత్యు తేవత ఊపిరిచప్పుడు వినిపిస్తోంది... జీవితంలో సరిపడా డబ్బు సంపాదించాక, మనం ఆలోచించాల్సిన విషయాలు వేరే ఉన్నాయి. కళలూ, అనుబందాలు, చిన్నప్పటి కలలూ, కోరికలూ, సేవ... ఇలా డబ్బుకి అవతల చాల ప్రపంచం ఉంది. కానీ డబ్బు వెనక పెట్టే పరుగు మనిషిని మరమనిషిలా మార్చేస్తుంది. అందుకు నేనే ఉదహరణ. ఇతరుల మనసుల్లోని ప్రేమని గుర్తించాలనే దేవుడు మనకి జ్ఞానేంద్రియాలను ఇచ్చాడు. కానీ డబ్బుకు మాత్రమే విలువ ఇచ్చే కాల్పనిక జగత్తును మనం సృష్టించుకున్నాం. నేను సంపాదించిన డబ్బు ఈ క్షణం నాకు తోడుగా లేదు. నా ఈ ఆఖరి ప్రయాణంలో అది నా వెంట రాదు. నేను నాతో తీసుకువెళ్లగలిగేది ప్రేమానుభూతులూ, అందమైన జ్ఞాపకాలూ మాత్రమే, ఈ ప్రేమపూర్వక అనుభూతులే ఎప్పుడూ మనతో ఉంటాయి. మనల్ని ఉన్నత స్థాయికి చేరుస్తాయి. నిజం, అంతా మన హృదయంలోనే, మన చేతుల్లోనే ఉంది.

ఈ ప్రపంచంలో అత్యంత ఖరీదైన మంచం తెలుసా?... నువ్వు రోగంతో బాధపడుతూ పడుకున్న మంచం. నీ కారు నడపడానికి ఒక డ్రైవర్‌ని నియమించుకోగలవు. నీ కోసం సంపాదించిపెట్టే ఉద్యోగులను నియమించుకోగలవు. కానీ నీ జబ్బునూ, నీ బాధనూ అనుభవించే వ్యక్తిని మాత్రం ఎన్ని కోట్లు పెట్టినా నువ్వు ఏర్పాటు చేసుకోలేవు. నువ్వు

దేన్ని కోల్పోయినా తిరిగి పొందవచ్చు కానీ చేజారిన జీవితాన్ని మాత్రం తిరిగి పొందలేవు. జీవితంలో ఈ రోజు మనం ఎంత గొప్ప స్థితిలో ఉన్నా- కథ ముగిసే రోజు, తెరపడే రోజు ఒకటి వస్తుంది. అప్పుడు- ఎంత ఆరాటపడినా కాలం వెనిక్కి మళ్లదు. అందుకే... కాస్త ముందే కళ్లు తెరువు. డబ్బును కాదు. నీ కుటుంబాన్ని ప్రేమించు. ఆనందంగా జీవించు. అందరినీ ఆనందంగా ఉంచు.

(ఆపిల్ కంపెనీ సృష్టికర్త, ప్రపంచ మేదావుల్లో ఒకరైన స్టీవ్ జాబ్స్ ఆస్పత్రిలో, తన ఆఖరి రోజుల్లో డైరీలో రాజుకున్న మాటలు)

## శ్రీ జగన్నాథపురి

సత్యయగు ముఖ్యదామం బద్రీనాథ్ క్షేత్రయుగానికి రామేశ్వరం. ద్వాపరయుగానికి ద్వారక ముఖ్య దామాలు కాగా కలియుగానికి ముఖ్య భగవద్దామం పూరీ. ఈ నీలావల క్షేత్రం కలియుగంలో సమస్త పాపాలను నాశనం చేసి పతితోద్ధారణ గావిస్తుంది.

## కథ

ఒకసారి ద్వారకలో శ్రీకృష్ణుని రాణుల శ్యామసుందరుని వ్రజలీలలను, గోపీ- ప్రేమను వినిపించమని రోహిణి మాతను ప్రార్థించారు. అప్పుడు రోహిణి మాత లోపలికి ఎవరిని రానివ్వద్దంటూ సుభద్రను ద్వారం వద్ద కాపలాగా నియమించి శ్రీకృష్ణుని రాణులకు స్వామి వ్రజలీలలను, గోపికల ప్రేమను వినిపించసాగింది. శ్రీకృష్ణ బలరాములు వచ్చినా సుభద్ర వారిని లోపలకు రానివ్వకుండా ద్వారం వద్దే నిలిపివేసింది. లోపల రోహిణీ మాత వర్ణిస్తున్న వ్రజ లీలామృతం, గోపికా ప్రేమ వృత్తాంతంలోని కొన్ని అంశాలు ద్వారం వద్ద నిల్చొన్న ముగ్గురికీ వినిపించాయి. అవి వింటున్న శ్రీకృష్ణ బలరాములు సుభద్రల శరీరాలు ద్రవించసాగాయి.

అంతలోనే అక్కడకు దేవర్షి నారదుడు విచ్చేశాడు, ప్రేమతో ద్రవించి మార్పు చెందిన ఆ ముగ్గురి విగ్రహాలను దర్శించుకొని, వారిని అదే రూపంలో ఉండమని ప్రార్థించాడు. కలియుగంలో మేము ఇదే రూపంలో ఉంటామని శ్రీ కృష్ణభగవానుడు వరదానం ఇచ్చాడు.

ఉత్కళలోని నీలాచలం మీద నీల-మాధవ మూర్తి ఉన్నదని మాళవ రాజైన ఇంద్రద్యుమ్నునికి తెలిపింది. ఆ రాజు నీలమాధవ మూర్తి దర్శనార్థం నీలాచలానికి వెళ్ళేసరికీ దేవతలు ఆ మూర్తిని స్వర్గానికి తీసుకువెళ్ళిపోయారు. అప్పుడు రాజు తపస్సు చేయడం ప్రారంబించాడు. దారు విగ్రహంగా అయనకు భగవద్దర్శనం అవుతుందని ఆరోజు ఆకాశవాణి వినవచ్చింది. ఒకరోజున ఒక పెద్దకొయ్య సముద్రంలో నుండి అక్కడకు కొట్టుకువచ్చింది. దానితోనే విగ్రహం చేయించాలని ఇంద్రద్యుమ్న రాజు నిశ్చయించుకొన్నాడు. నిపుణులైన పనివాని రూపంలో విశ్వకర్మ హఠాత్తుగా అక్కడకు వచ్చి, తాము విగ్రహం తయారు చేస్తున్న గదిని, తాను చెప్పకముందే ఎవరూ తెరవకూడదని తెలిపాడు. మూసివున్న గదిలో విశ్వకర్మ విగ్రహాలను తయారుచేడం మొదలుపెట్టాడు. అనేక దినాలు గడిచిపోయాయి. పనివాడు ఆకలిదప్పులతో మరణిస్తాడేమోననే భయంతో ఆ గది తలుపులు తెరిపించాలని మహారాణి మొండిపట్టు పట్టింది. తీరా తలుపులు తెరిచి చూడబోతే ఆ పనివాడు అదృశ్యమైపోయాడు. మూర్తులు అసంపూర్ణంగా మిగిలిపోయాయి. ఈ మూర్తులను ఇదే రూపంలో ఇలగే ప్రతిష్ఠించండి అని ఆకాశవాణి పలికింది. కనుక యథాతథంగా శ్రీ బలరాముడు, శ్రీకృష్ణుడు , సుభద్రల మూర్తులను ప్రతిష్ఠించారు. పన్నెండేళ్ళకు ఒకసారి కొత్త మూర్తులను తయారుచేయించి, స్థాపించి పాత మూర్తులను విసర్జింప చేస్తారు.

**మార్గం :** ఆసన్‌సోల్, హౌరా-మద్రాసు మార్గాల్లో పూరికి నేరుగా రైళ్ళు వెళతాయి. డిల్లీ నుంచి ఇంచుమించు 2,134 కి.మీ. దూరంలో, హౌరా నుండి 500కి.మీ దూరాన ఉన్న శ్రీ జగన్నాథపురి ఒడిశా రాష్ట్రంలోని సముద్రతీరాన ఉంది. కటక్-భువనేశ్వర్, ఖురదా రోడ్డు స్టేషన్ నుండి పూరికి బస్సు సౌకర్యం ఉంది.

యాత్రీకులు బస చేయడానికి పూరీలో ఎన్నో ధర్మశాలలున్నాయి.

**స్నానఘట్టాలు :**

1. సముద్రంలో స్వర్గద్వారం దగ్గర మందిరం. ఇది జగన్నాథుని ఆలయానికి ఒకటిన్నర కి.మీ. దూరంలో ఉంది.

2. రోహిణి కుండం - ఇది మందిరం లోపలే ఉంది.


3. ఇంద్రద్యుమ్న సరోవరం - ఇది జగన్నాథ క్షేత్రానికి రెండున్నర కి.మీ.ల దూరంలో గుండిచా మందిరం దగ్గర ఉంది.

4. మార్కేండేయ సరోవరం, చందన చెరువు దగ్గరే ఉన్నాయి. ఇవి మందిరానికి ఒక కి.మీ దూరంలో ఉన్నాయి.

5. శ్వేత గంగా సరోవరం సముద్రానికి వెళ్ళే మార్గంలో ఉంది.

6. లోకనాథ సరోవరం - జగన్నాథ ఆలయానికి మూడు కి.మీ. దూరంలో గల లోకనాథమందిరానికి సమీపంలో ఉంది.

**- దైవమ్ సౌజన్యంతో**



## KANCHI – HERITAGE CITY

Kanchipuram a otherwise known as Kanchi (previously romanized as Kāñci-ura, Conjevaram) [1] is a city in the Indian state ofTamil Nadu, 72 km (45 mi) from Chennai – the capital of Tamil Nadu. The city covers an area of 11.605 km2 (4.481 sq mi) and had a population of 164,265 in 2001.[2] It is the administrative headquarters of Kanchipuram District. Kanchipuram is well-connected by road and rail. Chennai International Airport is the nearest domestic and international airport to the city, which is located at Tirusulam in Kanchipuram district.

Located on the banks of the Vegavathy river, Kanchipuram has been ruled by the Pallavas, the Medieval Cholas, the Later Cholas, the Later Pandyas, the Vijayanagar Empire, the Carnatic kingdom, and the British. The city's historical monuments include the Kailasanathar Temple and the Vaikunta Perumal Temple. Historically, Kanchipuram was a centre of education [3] and was known as the ghatikasthanam, or "place of learning".[4] The city was also a religious centre of advanced education for Jainism andBuddhism between the 1st and 5th centuries.[5]

In Hindu theology, Kanchipuram is one of the seven Indian cities to reach final attainment. The city houses Varadharaja Perumal Temple, Ekambareswarar Temple, Kamakshi Amman Temple, and Kumarakottam Temple, which are some of major Hindu temples in the state. The city is a holy pilgrimage site for both Saivites and Vaishnavites. Of the 108 holy temples of the Hindu godVishnu, 14 are located in Kanchipuram. The city is well known for its hand woven silk sarees and most of the city's workforce is involved in the weaving industry.[6]

Kanchipuram is administered by a Special grade municipality constituted in 1947. It is the headquarters of the Kanchi matha, a Hindu monastic institution believed to have been founded by the Hindu saint and commentator Adi Sankaracharya, and was the capital city of the Pallava Kingdom between the 4th and 9th centuries.

Kanchipuram has been chosen as one of the heritage cities for HRIDAY - Heritage City Development and Augmentation Yojanascheme of Government of India.

**-Chief Editor.**

## VIVAHA PARICHAYA VEDIKA

### Wanted Bride Grooms:

**1. Pundru Lakshmi,** D/o. Vasudev Rao, D.O.B: 30/11/1989, Gothram: Nill, Star : Mula, Qualification: M.A Telugu, Occupation: Working As Telugu Lectureor, B, K, Col, Korlam, Contact: 9985035340

**2. Malipeddi Seranya ,** D/o. Malli Babu, D.O.B: 27/10/1990, Gothram: Vasista, Star: Sravanam, Rasi:makara, Qualification: B.Tech(EEE),. Occupation: Job Trails Contact: 9652727045

**3. Madugula Vardhani,** D/o Krishna Rao, D.O.B: 27/01/1991; Gothram: Agasya, Star: Mrugasira, Rasi: Vrushabha, Qualification: B. Tech,. Occupation: Working In In Focis, Hyd, Contact:9581078007

**4. Pekala Anupama ,** D/o. Yogeswara Rao, D.O.B: 08/06/1990, Gothram: Parasara, Star: Jyeshta-4, Rasi: Vruchika, Qualification: B.Tech;. Occupation: Working In AS.P.O In Canara Bank, Srikakulam, Contact: 7382921921

**5. Maram Purnima ,** D/o Rajeshwara Rao, D.O.B: 13/05/1992, Gothram: Kasyapa, Star : Hasta, Rasi: Kanya, Qualification : B.FormC,. Occupation: Job Trails, Contact:9581078007

**6. Madugula Latha ,** D/0 Simhachalam, D.O.B: 19061980, Gothram: Agstya, Star: Pubba, Rasi: Simha, Qualification: M.A,B,ED,. Occupation: Economics Lecturer, G.J College Pathapatnam, Contact: 9490762557

**7. Malipeddi Surekha,** D/0 Butchi Babu, D.O.B: 21/11/1992, Gothram: Vasista, Star: Hastha, Rasi : Kanya, Qualification: B.Tech, Occupation: Job Trails, Contact : 9493469508

**8. Yetchina Sruthi,** D/o. Srinivasa Rao, D.O.B: 13/05/1993, Gothram: Soundilya, Star: Dhanista-1, Rasi: Makara, Qualification: B.tech (EEE), Occupation: Job Trails, Contact: 9441357490.

### Wanted Brides :

**1. Baswa Girish Kumar,** S/o. Janardhana Rao, D.O.B: 27/05/1989 Gothram: Kasyapu, Star: Dhanista, Occupation:AE in BHEL.

Date of Publishing : 06-04-16
Date of Posting : 07-04-16

**2. Bandaru Ravi Sankar,** S/o.B. Trnadha Rao, D.O.B: 28/05/1984 Gothram: Goutam Mahamuni, Star: Aswini, Rasi: Mesa , Occupation: Mechanical Engineer in Aditya Birla Zindal Goup, Contact: 9668810651.

**3. Anil Kumar Guntuku,** S/o. Butchi Babu, D.O.B: 15/08/1985 Gothram: Koundinya, Qualification: MCA , Occupation: Software Developer, Contact: 9030539940.

**4. Manikanta Allamsetti,** D.O.B: 29/04/1987 Gothram: Gangeya Mahamuni, Rasi: Mesam , Qualification : MBA , Occupation: Pharma Manager, Contact: 9030905205

**5. Madugula Kiran Kumar,** S/o. Manmadha Rao , D.O.B: 24-04-1985, Star:Mrugasira, Rasi: Midhunam , Qualification: M.Tech (Mechanical), Occupation: Asst. Manager, Hyderabad, Contact: 9533286667

**6. Atla Prakasha Rao,** S/o. Chalapathi Rao , Contact: 8465934968

**7. Allamsetti Sunil,** S/o. A. Rambabu , D.O.B: 28-05-1989 , Gothram: Gangeya Mahamuni, Star: Satabisham, Rasi: Kumba , Qualification: Intermediate, Occupation: Private Job Rs. 18000/- Salary per Month, Contact: 7680047139

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-17** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

## BOOK-POST

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222